


తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

ఆదివారం 03 మార్చి 2024 | పేజీలు 8



ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటీ, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305


# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజాజ్యోతి మార్చ్ 02:**



పార్లమెంటు ఎన్నికల సన్నద్ధతలో భాగంగా చేపడుతున్న ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి సహాయ రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, భద్రతాపరమైన ఏర్పాట్లు, అంతర్రాష్ట్ర సరిహద్దులు, జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను నెలకొల్పడం, ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలను ఏర్పాటు చేసి వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం తదితర అంశాలను సమీక్షిస్తూ, సహాయ ఎన్నికల అధికారులకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏవైనా అనుచిత సంఘటనలు చోటుచేసుకున్న వాటిని, అసాధారణ రీతిలో ఓటింగ్ నమోదైన వాటిని సమస్యాత్మక జాబితాలో చేర్చాలన్నారు. ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర క్రియాశీలకమైనందున వారికి వచ్చే వారం రోజుల వ్యవధిలో సహాయ రిటర్నింగ్ అధికారుల స్థాయిలోనూ శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి విధులు, బాధ్యతలపై

మిగతా2లో..



శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే

# కఠిన చర్యలు తప్పవు

## రౌడీ షిటర్ల మేళాలో పాల్గొన్న పోలీస్ కమీషనర్ వెల్లడి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02:**



నేడు పోలీస్ పరేడు గ్రౌండ్ లో " రౌడీ షిటర్ల మేళా" కార్యాక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సదర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ కల్మేశ్వర్ సింగెనివార్, ఐ.పి.యస్., పాల్గొని పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో మొత్తం 326 మంది రౌడీ షీటర్లు ఉన్నారని, ఈ మేళాలో రౌడీషిటర్ల దినచర్యలను వారి రాకపోకలను క్షుణ్ణంగా తెలుసుకోవడం, వాళ్లు ఇప్పటి వరకు ఎవరెవరిని కలిసారు, ఎందుకోసం కలుస్తున్నారు, భవిష్యత్తులో

మిగతా2లో..

## పలు గ్రామాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి





**మాక్లూర్,ప్రజాజ్యోతి, మార్చి 02**

మాక్లూర్ మండలంలోని ముల్లంగి(బి),దర్మొర,సింగంపల్లి, కృష్ణానగర్ గ్రామాలలో ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి పర్యటించారు. ఈ సందర్భంగా ముల్లంగి గ్రామంలో ఉపాధి హామీ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ పని కూలీలతో ముఖా ముఖి నిర్వహించారు.దర్మోర గ్రామంలో డంపింగ్ యార్డ్,పల్లె పకృతి వనన్ని మరియు నర్సరీని

మిగతా2లో..

# అయోధ్య అస్తా ప్రతేక రైల్ ను జెండా ఊపి ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02:**

ఇందూర్ నుండి అయోధ్యకు వెళ్లే రెండో విడత ప్రతేక రైలు ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది,అనంతరం ధన్ పాల్ మాట్లాడుతు అస్తా ప్రతేక రైలులో అర్బన్ నుండి 352 మంది మరియు పార్లమెంట్ నుండి 1500 బయలుదేరారు అని, వారికీ భోజనం, టీ,స్నాక్స్ అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని,



భక్తులందరికి ఎటువంటి

మిగతా2లో..

# ఇంటర్ పరీక్షల్లో 427మంది గైర్ హజర్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02:**

ఈ రోజు జరిగిన రెండవ సంవత్సరం ఇంగ్లీషు పరీక్షల్లో 427 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్ హాజరు అయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రఘురాజ్ తెలియజేశారు. జిల్లాలో ఈరోజు 97 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, స్క్వాడ్ ల ఆధ్వర్యంలో 46 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రఘురాజ్ శనివారం బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధుమలంచ జూనియర్ కళాశాల తో పాటు మరో 6 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ రవికుమార్, శ్రీ రజియుద్దిన్ అస్లాం, శ్రీ దేవరామ్ లు 5 పరీక్ష కేంద్రాలను, హైపవర్ కమిటీ డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో 6 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్లు 22 పరీక్ష కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ లు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని తెలియజేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్ తెలిపారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే

# కఠిన చర్యలు తప్పవు

(మొదటిపేజీ తరువాయి..)

ఎలాంటి అల్లర్లకు / శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తారు అనే దానివి తెలుసుకోవడం జరిగింది. కావున రౌడీ షిటర్లు వారు ప్రతీ రోజు వారి ఉద్యోగం నిర్వహించుకుంటు వారి ఇంటి వద్దనే ఉండాలని ఏ తగాదాలలో పాల్గొనవద్దని, ప్రధాన కూడళ్లలో సమావేశాలలు నిర్వహించకూడదని, రాత్రి సమయాల్లో హొటళ్ల వద్ద పాన్ షాపుల వద్ద ఉండరాదని తెలియజేశారు. ప్రతీ ఒక్క రౌడీ షిటరు తమ నడవడికను మార్చుకోవాలని, లేనియెడలవారి పై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవ్వరికైనా వ్యక్తిగత ప్రతిష్టకుభంగం కలిచించడం లేదా సమాజంలో ఉద్రిక్తతలను రేపే విధంగా వ్యవహారించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ప్రతీసారీ చట్టప్రకారం కేసులు నమోదు అవుతుంటాయే వారిపై పి.డి యాక్టు నమోదు చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రొబైషనరీ ఐ.పి.ఎస్., బి. చైతన్య రెడ్డి, నిజామబాద్, ఆర్మూర్, బోధన్ ఎ.సి.పిలు శ్రీ ఎల్. రాజా వెంకట్ రెడ్డి, శ్రీ బస్వారెడ్డి, శ్రీ పి. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం, సి.ఐలు, ఎస్.ఐలు మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

(మొదటిపేజీ తరువాయి..)

క్షుణ్ణంగా తర్ఫీదు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో సెక్టోరల్ అధికారులకు శిక్షణ తరగతులు పూర్తి చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరోమారు ఏ.ఈ.ఆర్.ఓ ల స్థాయిలోనూ సెక్టోరల్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను వారు నిర్దేశిత గడువులోపు అందించేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సమయంలో నీటి వసతి, టాయిలెట్స్, విద్యుత్, ర్యాంపులు వంటి వసతులను పరిశీలించాలన్నారు. అంతర్రాష్ట్ర, జిల్లా సరిహద్దుల వద్ద తనిఖీ కేంద్రాలను నెలకొల్పేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలకు కూడా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి, సి.విజిల్ యాప్, ఈ.ఎస్.ఎం.ఎస్ యాప్ లను వారు ఇన్ స్టాల్ చేసుకునేలా సూచించాలని అన్నారు. ముఖ్యంగా ఎన్నికల సంఘానికి వెంటదివెంట గడువులోపు నివేదికలను ఈ.ఎస్.ఎం.ఎస్ యాప్ ద్వారా పంపాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ.ఎస్.ఎం.ఎస్ పనితీరుపై పూర్తి అవగాహన కల్పించాలని, జాప్యానికి తావులేకుండా గడువులోపు నివేదికలు పంపించేలా బృందాలను సన్నద్ధం చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య రెడ్డి, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, ఏ.సీ.పీలు రాజా వెంకట్ రెడ్డి, బస్వారెడ్డి, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీపీఎం ప్రజాపంథ నాయకుని మాతృమూర్తి గట్టు ముత్తెమ్మకు విప్లవ జోహార్లు

### - పార్థివ దేహం జిల్లా మెడికల్ కాలేజీ కి అప్పగింత

### - అవయవ దానం చేయడం అభినందనీయం



**నిజామాబాద్ , మార్చి 02( ప్రజా జ్యోతి )** నవీపేట్ మండలం బినోల గ్రామానికి చెందిన ముత్యమ్మ శనివారం రోజు ఉదయం తుది శ్వాస విడిచింది.. ముత్తెమ్మకు ఇద్దరు కుమారులు ప్రభు చరణ్,దేవదాస్. కుమార్తె సుశీల లు ఉన్నారు.తమకు జన్మనిచ్చిన తల్లి పార్టీ దేహాన్ని (డెడ్ బాడీ) సాంప్రదాయాన్ని విడనాడి వైద్య విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కుటుంబసభ్యులు ఎంతో చైతన్యాన్ని ప్రదర్శించి నిజామాబాద్ మెడికల్ కాలేజీకి అప్పచెప్పారు.వీరి బంధుమిత్రులు కొంత తమ అభిప్రాయాలతో ఏకీభవించకపోయినా మా అమ్మ నలుగురికి ఉపయోగపడాలని మెడికల్ కాలేజీకి అందజేయడం ఎంతో అభినందనీయమని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ప్రభాకర్ అన్నారు. వాస్తవానికి ప్రభుత్వం మెడికల్ కాలేజీల్లో ప్రాక్టికల్స్ కు డెడ్ బాడీ లు కరువైన ఈ రోజుల్లో సమాజ ఉపయోగానికి బతికున్న రోజుల్లో అవయవదానం చేస్తానని ప్రకటించి మరణాంతరం ఈ క్రమాన్ని తప్పకుండా ఆ కుటుంబం అనుసరించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా క్రీస్తు శేషులు సామ్యూల్ తన తండ్రి కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్తగా పనిచేశారని ఆ పరంపరంగా కొడుకు ప్రభు చరణ్ సిపిఎంఎల్. ప్రజాపంథా పార్టీలో రైతు కూలీ, విడి రంగాల్లో పనిచేస్తూ అనారోగ్యంతో తన కుటుంబంలో ఉంటూనే సమాజం అభివృద్ధి కోసం మార్పు కోసం ఆలోచిస్తూ తన తల్లి డెడ్ బాడీని ప్రభుత్వం మెడికల్ కాలేజీకి అప్పజెప్పే విషయంలో చొరవ తీసుకొని ఆచరించడం ఎంతో చైతన్యం ప్రకటించారని కొనియాడారు.ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కి అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఒక విజ్ఞప్తి చేస్తూ అవగాహన సదస్సులు నిర్వహించాలని ఇప్పటికే 18 మంది పార్టీవ దేహాలు(డెడ్ బాడీ లు) అప్పచెప్పడం జరిగిందని వారి కుటుంబ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి వారు తీసుకున్న నిర్ణయాలను అభినందించాల్సిన అవసరం ఉందని కూడా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ ప్రజాపంథా నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం వెంకన్న,జిల్లా నాయకులు కే గంగాధర్,బోధన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్, సాయి రెడ్డి.,డాంగే సాయిలు, కుటుంబ సభ్యులు, వైద్య విద్యార్థులు,ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య అస్తా ప్రతేక రైల్ ను జెండా ఊపి ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

(మొదటిపేజీ తరువాయి..)

ఇబ్బంది లేకుండా అయోధ్యలో అడుగుపెట్టిన దగ్గరనుండి దర్శనం చేపించి మళ్లి రైలు ఎక్కేవరకు పూర్తి బాధ్యత కేంద్రప్రభుత్వం రైల్వే సిబ్బంది, ఆలయ సిబ్బంది చూసుకుంటారని తెలియజేసారు, జనవరి 22 నుండి భారతదేశం కాకుండా ప్రపంచ దేశాలలో కూడా రామనామ జపం జరుగుతుందని,ఈ రోజు ఆ బాల రామున్ని దర్శించుకొని జన్మ ధన్యం చేసుకుంటున్నారని, హిందువుల ఏళ్ల నాటి కళ సాకారం కావడం వారి కళ్ళల్లో ఆనందభాష్పలు చూస్తున్నాం అని అన్నారు, ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ కి , కేంద్ర రైల్వే శాఖ మంత్రివర్యులు వైష్ణవ్ ఇందూరు ప్రజల తరుపున ప్రతేక ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్, జిల్లా ఉపధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీ నారాయణ గారు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, కార్పొరేటర్స్ పంచారెడ్డి ప్రవళిక, ఎర్రం సుదీర్, బీజేపీ నాయకులు పవన్, పవన్ ముందడ, హరీష్ రెడ్డి, కిరణ్ జింజోడ్, మరియు బీజేపీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి

(మొదటిపేజీ తరువాయి..)

సందర్శించారు.సింగంపల్లి గ్రామంలో సంపదవనలను పరిశీలించారు.కృష్ణానగర్ గ్రామంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు చేపడుతున్న అదాయాభివృద్ధి కార్యక్రమాలను సందర్శించి,సంఘం ఏర్పాటు ఉద్దేశం సామజిక అంశాల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయగౌడ్,డీపీఎం సాయిలు, స్త్రీనిది ఆర్ఎం రాందాస్, ఎంపీడీఓ క్రాంతి,ఎంపీఓ శ్రీనివాస్,ఏపీఓ ఓంకార్,ఏపీఎం అనిల్ కుమార్,తదితరులు,పాల్గొన్నారు



# విద్యార్థి దశలో పదవ తరగతి కీలకం

### రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్

**కామారెడ్డి, మార్చి 2, ( ప్రజా జ్యోతి )** విద్యార్థి దశలో పదవ తరగతి వాళ్ల భవిష్యత్తులో అతి కీలకం అని కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ అంకన్న గారి నాగరాజు గౌడ్ అన్నారుబీబీపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 45 మంది విద్యార్థినులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ స్థానిక ఎస్ఐ ప్రభాకర్ తో కలిసి పరీక్ష అట్టలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇష్టపడి చదివి పరీక్షలు రాస్తే ఉజ్వల భవిష్యత్తు వుంటుందన్నారు భయం వీడనాడి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే సాధన అవసరమన్నారు విద్యార్థి దశలో పదవ తరగతి పరీక్షలు మొదటి మెట్టని ఒక మలుపు లాంటిదని శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు ఎస్ఐ ప్రభాకర్ మాట్లాడుతూ నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈ స్థాయికి వచ్చానని పరీక్షలు బాగా రాసి ఉత్తమ పలితాలు సాధిస్తే అటు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు, జన్మనిచ్చిన తలిదండ్రులకు మంచి పేరు తెచ్చిన వారవుతారని సూచించారు రెడ్ క్రాస్ మండల చైర్మన్ దాత బాశెట్టి నాగేశ్వర్ సహకారంతో వీటిని అందజేసినట్లు తెలిపారు ప్రిన్సిపాల్ మంగ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మా విద్యార్థినులకు పరీక్షా అట్టలు అందించినందుకు పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగ, మండల చైర్మన్ బాశెట్టి నాగేశ్వర్, వైస్ చైర్మన్ స్వామీ , మండల ఎంసీ మెంబర్లు వెంకట్ రెడ్డి, బాలరాజు, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# అంగన్వాడీల అద్వర్యం లో మహిళ దినోత్సవ వారోత్సవా లు

**కామారెడ్డి, మార్చి 2, ( ప్రజా జ్యోతి )** కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని దేవునిపల్లి అంగన్వాడీ మరియు డ్రైవర్స్ కాలనిలో గల అంగన్వాడీ సెంటర్ ల అద్వర్యం మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్స వాలలో 2 వ రోజు ఆక్టివిటీ జెండర్ ఇక్వాలిటీ, మహిళా హింస వ్యతిరేక దినం మరి యు హెల్ప్ లైన్ నంబర్స్ ల పై అవగహన కల్పించడం జరిగింది. అంతర్జాతీయంగా మహిళా దినోత్సవం , మరియు మహిళాలు ఎదురుకుంటున్నా హింసల గురించిమహిళలసాది కారత గురించి చర్చించడం జరిగింది.181,1098,100,14567 షీటీమ్ మొదలగు వాటి గురించి కూడా చర్చించారు.కేంద్ర సిబ్బంది శారదా, ఐ సి డీ స్ సూపెర్ వైసర్ పద్మ గారు , మరియు సఖి సిబ్బంది సాయవ్వ, కవిత, గారు సఖి సర్వీసెస్ గురించి అవగాహనా కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో దేవణపల్లి సెక్టరు అంగనివాడీ టీచర్స్,సఖిసిబ్బం ది మహిళలు పాల్గొన్నారు.



# లక్ష విరాళం అందజేసిన యాదవ సంఘం



ముప్కాల్ : ముప్కాల్ లో (శుక్రవారం దేవుడు) అమ్మవారి ఆలయ నిర్మాణం కోరకు ?రూ.1,00,016/- (ఒక లక్ష పదహారు రూపాయలు) అందజేసిన ముప్కాల్ యాదవ పెద్ద సంఘం ప్రతినిధులు.. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు యాదవ సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముప్కాల్ యాదవ సంఘ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అంతర్జాతీయ సెక్స్ వర్కర్స్ దినోత్సవం



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02:** అంతర్జాతీయ సెక్స్ వర్కర్స్ హక్కుల దినాన్ని పురస్కరించుకొని నగరంలోని స్నేహ సొసైటీలో జరిగిన హక్కులపై జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేసిన గౌరవ జెడ్పి చైర్మన్ శ్రీ దాదన్నగారి విఠల్ రావు గారు, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, కార్యవర్గ సభ్యులు వీరేశం, డాప్యూ డి. పి. ఎం. సుధాకర్, సఖీ సెంటర్ భాను ప్రియా, T. I. ప్రాజెక్టు మేనేజర్ మోయిజ్ అహ్మద్, మహిళా సెక్స్ వర్కర్లు, ట్రాన్స్ జెండర్లు, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.చైర్మన్ గారు మాట్లాడుతూ అనివార్యకారణాల వలన, ఆర్థిక ఇబ్బందుల వలన వీరు ఇలా తయారు కావడం జరిగిందని, ఈ అవగాహన కార్యక్రమం ద్వారా నిజ జీవితంలో రావాలని ఇబ్బందులు ఐతే సఖీ కేంద్రాన్ని సంప్రదించాలని ఫ్రీ డైల్ 181 కు కాల్ చేయాలని, ప్రభుత్వం కూడా అండగా ఉంటుందని తెలిపినారు.



# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అభ్యర్థులకు టెట్ లో అర్హత మార్కులు తగ్గించాలి

### ఓసీ పేద విద్యార్థులకి న్యాయం చేయాలి

### రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి

### తెలంగాణ జేఏసీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంతో చర్చలు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02:** ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం ముందుగా నిర్వహించే ఉపాధ్యాయుల అర్హత పరీక్ష (టెట్ )లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కు అర్హులైన అగ్రవర్ణ పేదలకు కూడా బీసీ అభ్యర్థుల మాదిరిగా అర్హత మార్కులు తగ్గించాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ముద్దసాని కోదండరాంను కలిసి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కటాఫ్ మార్కులు తగ్గించాలని కోరడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నిర్వహించే పోటీ పరీక్షల్లో అర్హత సాధించాలంటే ముందుగా ప్రతి ఒక్క బీఈడీ, టిటిసి చేసిన అభ్యర్థులు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్ )లో అర్హత సాధించాల్సి ఉంది.



కావున ఈ ఉపాధ్యాయ అర్హత పరీక్షలో ఓసి అభ్యర్థులకు 90 మార్కులు, బీసీ అభ్యర్థులు 75 మార్కులు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 60 మార్కులు సాధించాలి. దీంతో 89 మార్కులు సాధించిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అర్హత కలిగిన అభ్యర్థులు ఒక్క మార్కుతో వేల సంఖ్యలో అభ్యర్థులు, ఉపాధ్యాయ పోస్టుల కొరకు నిర్వహించే పరీక్షల్లో తీవ్ర అన్యాయం జరుగుతుంది. కావున ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్ కు అర్హత కలిగిన అగ్రవర్ణ పేదలకు కూడా బీసీ అభ్యర్థుల మాదిరిగా 75 మార్కులకే టెట్ అర్హత పరీక్ష మార్కులు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఈ సమస్యపై దృష్టి సారించి పరిష్కరించి అర్హులైన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అభ్యర్థులకు తగిన న్యాయం చేయాలని కోరారు.

# పల్స్ పోలియో అవగాహన ర్యాలీ

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02:** పోలియో దినోత్సవం పురస్కరించుకొని నేడు ఉదయం 8 గ0టల కు పాత కలెక్టరేట్ ఆవరణలో పల్స్ పోలియో ర్యాలీనీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం సుదర్శనమ్ గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పోలియో నిర్మూలన నినాదాలతో కొనసాగుతూ,ఎస్పీ క్యాంప్ ఆఫీసు , బస్టాండ్ మీదుగా మెడికల్ కాలేజ్ ఆవరణలోని డిఐఓ ఆఫీసు వరకు చేరుకుంది. .ర్యాలీ తర్వాత పల్స్ పోలియో కార్యక్రమం పై డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం సుదర్శనం మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం మార్చి మూడో తారీకు రోజు బూతు కార్యక్రమముగా 0-5సం" పిల్లలందరికి పోలియో చుక్కలు వేసి మార్చి 4, 5వ తారీఖు రోజుల్లో ఇంటింటికి పోలియో చుక్కలు, పోలియో ఆదివారం రోజు తప్పిపోయిన పిల్లలకు, ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరికీ వేయబడును అని తెలియజేశారు. ఈ పోలియో చుక్కలను ప్రతి గ్రామంలో పోలియో చుక్కల కేంద్రాల్లో మరియు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ వైద్యశాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో, పోలియో చుక్కల భూతులలో, బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వేస్తారన్నారు. జిల్లాలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 1,91,0 81 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నారని వీరికి 1007 పోలియో భూతుల ద్వారా మరియు 37 ట్రాన్సిట్ బూతులు, 37 మొబైల్ టీం ల ద్వారా



పోలియో చుక్కలు వేస్తారన్నారు. మొత్తం 4277 టీమ్ మెంబర్స్, ఒక వంద సూపర్వైజర్స్ ద్వారా మరియు 1212 ఆశా వర్కర్లు 2007 అంగన్వాడీ టీచర్ల ద్వారా పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తారని, ప్రస్తుతం జిల్లాలో రెండు లక్షల 40 వేల పోలియో చుక్కలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎ అశోక్ గారు మాట్లాడుతూ జీరో టు ఫైవ్ అక్షరాల లోపు పిల్లలందరికీ 100% పోలిచుక్కలు వేయించాలని, పోలియో బూతులోని టీమ్ మెంబర్స్ అంతా కూడా ఒక్కొక్కరు ఒక పనిని నిర్వహిస్తూ విజయవంతం చేయాలన్నారు.నిజామాబాద్ డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అంజన, పి వో ఎన్ వి బి డి సి పి డాక్టర్ తుకారాం రాథోడ్, డెమో బి గంగాధర్, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, స్వామీ సులోచన, భూమన్న, గవర్నమెంట్ జనరల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సబితా,సిబ్బంది మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, వివిధ పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆశా కార్యకర్తలు నర్సింగ్ కళాశాల సిబ్బంది మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పద్మశాలి సంఘం ఎన్నికలు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02:** 21 పదవులకు గానూ ఎన్నికల ప్రకటన విడుదల చేయగా అన్ని పదవులకు ఒక్కో నామినేషన్ మాత్రమే రావడంతో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు పద్మశాలి సంఘం ఎన్నికల అధికారి డాక్టర్ అనుమల్ల సత్యనారాయణ చెప్పారు.నూతన కార్యవర్గానికి శనివారం జిల్లా పద్మశాలి సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో దృవీకరణ పత్రాలు అందజేసినట్టు ఆయన వివరించారు నూతన అధ్యక్షుడిగా బిజ్జు దత్తాద్రి,కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పుల్గం హన్మాండ్లు,ప్రధాన కార్యదర్శిగా అవదూత దశరథం,కోశాధికారిగా గుడ్ల భూమేశ్వర్ లతో పాటు ఉపాధ్యక్ష,సంయుక్త కార్యదర్శులు,ఆర్గనైజింగ్ కార్యదర్శుల పదవులకు నామినేషన్లు వేసిన వారందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆయన పేర్కొన్నారు. మూడు సంవత్సరాల పాటు నూతన కార్యవర్గం పదవిలో ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బిజ్జు దత్తాద్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని పద్మశాలీలందరిని ఐక్యం చేసి వారు అన్ని రంగాల్లో అభివృద్ధి సాదించేందుకు కృషి చేస్తానని చెప్పారు.పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేందుకు ఒక కార్యాచరణ రూపొందించి తదనుగుణంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు.జిల్లా పద్మశాలి సంఘం దీకొండ యాదగిరి ,పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అద్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో పరీక్ష పత్రాలు భద్రత



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 02 :** రాబోయే పదవ తరగతి పరీక్ష పత్రాలును పోలీస్ స్టేషన్లో భద్రపరిచినట్లు మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు తెలిపారు. శనివారం రెంజల్ పోలీస్ స్టేషన్లో రాష్ట్ర జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్షల పత్రాలను మండలానికి రావడంతో వాటిని పోలీస్ స్టేషన్లో భద్రపరిచినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రేఖ, పి ఆర్ టి మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఉపాధ్యాయులు ఆనంద్ తదితరులు ఉన్నారు.

# సాఫ్ట్ బాల్ క్రీడాకారులను అభినందించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02:** ఈనెల 21 నుండి 25 వరకు పాటలీపుత్ర స్టేడియం, పాట్నా బీహార్ రాష్ట్రంలో జరిగిన 41 వ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొన్న జిల్లా క్రీడాకారులు లిఅజ్మీర ఇందు జట్టు కెప్టెన్లి(సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల ఆర్మూర్), లిగోక సాత్విక,గోక శ్రావికలి సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్ధపల్లి) మరియు లికేతావత్ సోనీలి (ఏకలవ్య మోడల్ స్కూల్ ఇందల్వాయి) లు తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి



బంగారు పతకాలు అందుకున్న సందర్భంగా ఈరోజు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డిలి

తన నివాసంలో క్రీడాకారులను అభినందించినట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడాకారులు అంతర్జాతీయ, జాతీయ మరియు రాష్ట్ర పోటీలలో రాణించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గడిల శ్రీరాములు, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కోపూరి సంగీతరావు, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల ఆర్మూర్ ప్రిన్సిపల్ ధనవేని, సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి ప్రిన్సిపల్ గోదావరి, ఏకలవ్య మోడల్ ఇందల్వాయి ప్రిన్సిపల్ శ్రీనివాస్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు మరియు జిల్లా సాఫ్ట్ బాల్ సంఘ బాధ్యులు సోప్పరి వినోద్, నల్లూరి లత, అల్లుళ్ల అనిల్, మౌనిక, ఆకుల సుష్మ పటేల్, సంధ్య,లక్ష్మణ్, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ లు ఈ నరేష్, వేముల మౌనిక మరియు క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రికార్డులను తనిఖీ చేసిన డిఎల్పిఓ



రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్02 : పంచాయతీ పరిధిలోని సంబంధించిన వివరాల రికార్డులను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని డి.ఎల్. పి.ఓ సాయిబాబా సూచించారు. శనివారం రెంజల్ మండలంలోని అంబేద్కర్ గ్రామపంచాయతీ కార్యాలయం లో రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన వివరాలను రికార్డులలో పూర్తిస్థాయిలో నమోదు చేయాలన్నారు. గ్రామంలోని ఇంటి పనులను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాల న్నారు. ఆయన వెంట మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి సునీల్, తదితరులు ఉన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

- సర్వ సభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు....
- దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు...



రుద్రూర్, మార్చ్ 2 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ అక్కపల్లి సుజాత నాగేందర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సాధాసిదగా సాగింది. ముందుగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సర్వ సభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు రాకపోడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఈ సందర్భంగా ఎంపిపి అక్కపల్లి సుజాత నాగేందర్ మాట్లాడుతూ.. పలు అంశాలపై అధికారులకు వివరించారు. అనంతరం తహసీల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ.. ధరణిలో భూ సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నారోజీ గంగారాం, ఎంపిడిఓ సురేష్ బాబు, ఎంఈఓ శాంతకుమారి, ఎంపిఓ సాయిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పోలియో దినోత్సవం

.ముప్కాల్:- ఆదివారం రోజు 'పోలియో చుక్కల దినోత్సవం'ను పురస్కరించుకుని శనివారం రోజు ఉదయం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో 'పోలియో వ్యాధి నివారణకై గ్రామస్తులకు తెలిసేలా అవగాహన ర్యాలీ చేపట్టడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యం.రాకేష్ తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల వయస్సు లోపు గల పిల్లలకు ప్రతి సారి 'పోలియో మోతాదు' రెండు చుక్కలను వేసుకోవడం ద్వారా పిల్లలు పోలియో వ్యాధి సోకకుండా వుంటారని ఆరోగ్య శాఖ అధికారులు ఈ సందర్భంగా సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఇట్టి విషయాన్ని గ్రహించి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది సీహెచ్వో యం.మనీషా, ఏఎన్ఎం పి.పద్మ, ఆశ వర్కర్లు ఉమ, అమృత, అనిత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు..

# శ్రమ, పట్టుదలే విజయాలకు స్ఫూర్తి

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గురుకుల అధ్యాపక పోటీ పరీక్షల ఫలితాల్లో మాక్లూర్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని ప్రగతి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మూడు పోస్టులకు ఎంపికైంది. జువాలజీ సబ్జెక్టులో జూనియర్ లెక్చరర్, బయోసైన్స్ పీజీటీ, టీజీటీ పోస్టులకు ఎంపికైంది. జూనియర్ లెక్చరర్ అత్యుత్తమమైనది కావడంతో ఆ పోస్టునే తీసుకుంటానని తీసుకుంటానని చెప్పారు. ప్రగతి 2017 నుండి కేజీబీవీ ప్రత్యేక అధికారిగా పనిచేస్తున్నారు. అయితే ఆ ఉద్యోగం పర్మినెంట్ కాకపోవడంతో శాశ్వత ఉద్యోగం కోసం ప్రయత్నించింది. ఒత్తిడితో కూడిన విధులు నిర్వహిస్తూనే, మరోవైపు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మూడు పోస్టులకు ఎంపిక కావడం అభినందనీయం. ఇప్పటికే TS SET క్వాలిఫై అయ్యి, తెలంగాణ యూనివర్సిటీలో Ph.D చేస్తున్న ప్రగతి స్వస్థలం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కాలూర్ గ్రామం. నిరంతర శ్రమ, భర్త, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే ఈ విజయం దక్కిందని ప్రగతి తెలిపారు. ప్రత్యేక అధికారినిగా మాక్లూర్ కేజీబీవీని



అత్యుత్తమంగా తీర్చిదిద్దిన ప్రగతి, విద్యార్థినిగా చదువుకున్న సమయంలో PDSU విద్యార్థి సంఘంలో, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా పనిచేశారు. అదే క్రమంలో తోటి ఉద్యమ నాయకుడు సుధాకర్ ను కట్న కానుకల, కుల, సంప్రదాయ పట్టింపులు లేకుండా ఆదర్శ వివాహం చేసుకోవడం గమనార్హం.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల మేజిస్ట్రేట్ సునీత

పట్టించుకోని అధికారులు...



కోటగిరి, మార్చి 2, ప్రజా జ్యోతి, కోటగిరి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను మండల తహసీల్దార్ సునీత మధ్యాహ్నం సుమారు మూడు గంటల ప్రాంతంలో ఆకస్మికంగా తనిఖీ చేయగా అధికారులు హెల్త్ అసిస్టెంట్లు ఎవరు లేకపోవడము ఉన్నవారు పట్టించుకోకపోవడం వారు ఇష్టానుసారంగా సమాధానం చెప్పడంతో మెజిస్ట్రేట్ సైతం సూపర్వైజర్లు పల్స్ పోలియో పనిలో ఉన్నామని చెప్పడంతో డ్యూటీలో ఎవరున్నారని అడగగా ఎవరు ఏమి సమాధానం చెప్పకపోవడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండల ఆఫీస్ పక్కనే ఉండి ఇంత నిర్లక్ష్యం వహిస్తున్న మీరు వచ్చిన పేషెంట్లకు ఏం సమాధానం చేస్తారు ఏ మందులు ఇస్తారు అని వారిని ప్రశ్నించగా వారు మాత్రం తాసిల్దార్ మాటలకు సమాధానం చెప్పలేక మాకేం తెలియనట్టుగా ఉండిపోవడంతో మండల తాసిల్దార్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ రేపు వచ్చి ఆఫీసుకు సంబంధిత అధికారిని కలవాలని సూచించి ఆస్పత్రిలో ఇలా ఉంటే ప్రజలు ఎలా వస్తారని ఇలాంటి నిర్లక్ష్య వైఖరిని సహించేది లేదని, ఈ విషయంపై అధికారుల తీసుకెళ్తానని, అక్కడ ఉన్న హెల్త్ సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది వచ్చిన తాసిల్దార్ హోదాకు అగౌరవపరిచినట్లయింది. సంబంధిత అధికారులు స్పందించి ఈ నిర్లక్ష్య వైఖరిపై చర్యలు ఏ విధంగా ఉంటాయో వేచి చూడాల్సిందే.

# శ్రమ,పట్టుదలే విజయాలకు స్ఫూర్తి

మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 02 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గురుకుల అధ్యాపక పోటీ పరీక్షల ఫలితాల్లో మాక్లూర్ మండలం గుంజిలి గ్రామానికి చెందిన సత శేకర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మూడు పోస్టులకు ఎంపికయ్యారు.శేకర్ విద్యార్థి దశ నుండి చదువులో ముందుడే వారు.బాటని సబ్జెక్టులో జూనియర్ లెక్చరర్,బయోసైన్స్,టీజీటీ,పిజీటి పోస్టులకు ఎంపికయ్యాడు.జూనియర్ లెక్చరర్ అత్యుత్తమమైనది కావడంతో ఆ పోస్ట్ నే తీసుకుంటానని చెప్పారు.శేకర్ కొన్ని సంవత్సరాల నుండి ప్రైవేట్ టీచర్ గా పనిచేస్తున్నారు.ప్రస్తుతం జవహర్ నవోదయ విద్యాలయంలో స్టూడెంట్ కౌన్సిలర్ గా కర్ణాటకలో పని చేస్తున్నారు.అయితే ఆ ఉద్యోగం పర్మినెంట్ కాకపోవడంతో శాశ్వత ఉద్యోగం కోసం ప్రయత్నించి 3 ఉద్యోగాలు సాధించాడు.ఒత్తిడితో కూడిన విధులు నిర్వహిస్తూనే,మరోవైపు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మూడు పోస్టులకు ఎంపిక కావడం అభినందనీయం. ఇప్పటికే టిఎస్ సెట్ క్వాలిఫై అయ్యాడు.మూడు ఉద్యోగాలు సాధించిన శేకర్ ను గ్రామస్తులు అభినందించారు.



# ఇంటర్ ఎగ్జామ్ సెంటర్ ను పరిశీలించిన కమీషనర్

భీమ్ గల్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 2 భీంగల్ మండల కేంద్రం లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, కె. టీ. ఎస్ ఇంటర్ సెంటర్లను స్థానిక మున్సిపల్ కమీషనర్ వై. రామకృష్ణ శనివారం పరిశీలించారు. సెంటర్లలో మౌలిక సదుపాయాలు, పరీక్షల నిర్వహణను పరిశీంచారు. అనంతరం అర్బన్ పార్క్ లో కలియ తిరిగి పార్క్ లోని చెట్లను కాపాడాలని, పూల మొక్కలను పెట్టాలని, పార్క్ అంతా శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన సిబ్బంది శ్రీధర్, ఓంకార్ లు ఉన్నారు.ు

# పడిలేచిన మర్రిచెట్టుపై పాట చిత్రీకరణ...

ముప్కాల్:- ముప్కాల్ మండల కేంద్రంలోని పడిలేచిన మర్రిచెట్టు దేవస్థానం 'శ్రీ శివలింగేశ్వర స్వామి' ఆలయ ప్రతిష్ఠ గురించి తెలుగు రాష్ట్రాలకు తెలిసేలా శనివారం రోజు కళాకారుల చేత పాట చిత్రీకరణ చేపట్టారు. మండల కేంద్రానికి చెందిన పలువురు ప్రముఖులు ఇట్టి పాట చిత్రీకరణ కోరకు పాటుపడ్డారు. పాట చిత్రీకరణ కోరకు పాటుపడుతున్న వారిలో ఓ.రమేష్, ఉమేష్, రాంరాజ్, సతీష్ పలువురు ప్రముఖులు ఉన్నారు..

# తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా తాహెర్ బిన్ అందాన్



సిరికొండ,మార్చ్ 2 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ మండల కేంద్రానికి చెందిన ముద్దుబిడ్డ తాహిర్ బిన్ హమ్దాన్ తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు టపాకాయలు పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాకారం రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరికొండ ముద్దుబిడ్డ తాహెర్ బిన్ హందాన్ గతంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చైర్మన్ ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఆయన నేడు తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టడం తమ మండలానికి గర్వంగా ఉందని ఆయన అన్నారు ఇంకా ఎన్నో మంచి మంచి పదవులు చేపట్టాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్ నాయక్ బాదాల మహిపాల్ గాదరి నర్సారెడ్డి లియాకత్ అలీ రాములు నర్సింగరావు జాగిరవు నర్సారెడ్డి మల్లేష్ యాదవ్ కుందేళ్ళ శ్రీనివాస్ ఆసిఫ్ రమేష్ రిగుల నరసయ్య రామ్ రెడ్డి గఫార్ చేపూరు రాజేందర్ గౌడ్ మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఇంటర్ వాల్యుయేషన్ క్యాంప్ అధికారిగా రవికుమార్

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02: నిజామాబాద్ లోని ఇంటర్మీడియట్ జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రం అధికారిగా రవికుమార్ ను ఇంటర్మీడియట్ బోర్డు నియమించింది. రవికుమార్ పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులుగా కొనసాగుతుండగా, అలాగే ఆయనను నిజామాబాద్ మూల్యాంకన కేంద్రం పూర్తి స్థాయి అధికారిగా నియమించారు.



## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు.



**కోటగిరి, మార్చి 2, ప్రజా జ్యోతి,**
కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా ఆర్. బి. ఐ సూచన మేరకు నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ కోటగిరి వారు పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శిరీష, సుమయ్య, నానకు సింగ్, ప్రవీణ్, అమృత గెలుపొందిన విద్యార్థులకు ఏమంటారోలతో పాటు నాకు అంత బహుమతిని అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బి సాయిలు, కోటగిరి ఎన్ డి సి సి బ్యాంక్ మేనేజర్ కే గణేష్, సహాయ మేనేజర్ ఎన్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ సేవా సమితికి భగవద్గీత పుస్తకాలు అందజేత.



**కోటగిరి, మార్చి 2, ప్రజా జ్యోతి,**
కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ లో రామకృష్ణ సేవా సమితి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా పోతంగల్ గ్రామానికి చెందిన సితాలే కుటుంబ సభ్యులు డా,రమేష్ రామకృష్ణ సేవా సమితి 100 భగవద్గీత పుస్తకాలను శనివారం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా రామకృష్ణ సేవాసమితిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా భగవద్గీత పుస్తకాలను అందజేస్తూ ప్రతి ఒక్కరికి భగవద్గీత శ్లోకాల తెలియజేస్తూ ఆచరిస్తూ ధర్మ మార్గంలో నడవాలని విద్యార్థిని విద్యార్థులకు కూడా ప్రతిరోజు ఒక గంట క్లాసు నిర్వహించడం జరుగుతుం దని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు.

## కోటగిరి గ్రామంలో ఇంటి పన్ను వసూలు ముమ్మరం.

**కోటగిరి, మార్చి 2, ప్రజా జ్యోతి,**



కోటగిరి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మూడు రోజుల నుండి ఇంటి పన్నులు ఉమ్మరంగా వసూలు చేస్తున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటగిరి పెద్ద గ్రామంలో వివిధ గ్రామపంచాయతీ సెక్రటరీ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో మూడు బృందాలుగా ఏర్పడి ఒక్కొక్క బృందానికి ఐదు వార్డులు అప్పగించి ఒక్కొక్క బృందం వారు ప్రతి ఇంటింటికి తిరిగి ఇంటి బకాయిలను వసూలు చేస్తున్నారు ఈ బృందానికి అడగగా గ్రామంలో ప్రతి ఒక కుటుంబ సభ్యులు సహకరించి బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీ సెక్రటరీలు కాసుల స్వప్న, ఉమాకాంత్, వివిధ గ్రామ పంచాయతీ సెక్రటరీలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# హిందూ సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలు శిశు మందిరలు -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02:**
కోటగల్లీ శ్రీ సరస్వతి శిశు మందిర్ 32వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది,అనంతరం ధన్ పాల్ మాట్లాడుతు శిశు మందిరాలలో విద్య అభ్యసించడం ఒక గొప్ప వరం అని, విద్యార్థులకు విద్యతో పాటు దేశభక్తి, మన సంస్కృతి, సంప్రదాయాలను చిన్నప్పటినుండే నేర్పిస్తారని, మిగతా విద్యార్థులకు ఆదర్శంగా ఉంటారని, గొప్ప, గొప్ప లక్ష్యలను సాధించిన వారిలో చాలా మంది శిశు మందిరల విద్యార్థులు ఉండటం గర్వకారణం అని,కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా విద్యార్థులకు అన్ని రంగాలలో నైపుణ్యం పొంపొందిస్తూ ముఖ్యంగా మన ధర్మాన్ని, హిందూ సంప్రదాయాలను, నిలబెట్టే క్రమంలో ఈ దేశాన్ని విశ్వగురువుగా నిలపెట్టడానికి కృషి చేస్తున్న యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు అందరికి ప్రతేక ధన్యవాదములు తెలియజేసారు, శిశుమందిరాలకు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో గంగాధర్,DR.రాజేంద్ర ప్రసాద్, పవన్ కేడి, ప్రసాద్, రాజశేఖర్, మేఘ గారు, నాగరాజు గారు,బీజేపీ జిల్లా ఉపధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, గారు బీజేపీ నాయకులు దోర్నాల రవి, మఠం పవన్, మరియు స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్నతెలంగాణ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ క్రికెట్ మెన్ టవర్నమెంట్

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 02:**
తెలంగాణ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ క్రికెట్ మెన్ టోర్నమెంట్ ఐదవ రోజు సెకండ్ సెమిఫైనల్ మ్యాచ్ వర్సిటీ పి జి టిమ్ తో గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి టీం తలపడగ టి యూ పి జి టీం టాస్ గెలిచి బాటింగ్ ఎంచుకొని 15 ఓవర్లలో 141 పరుగులు సాధించి జీడీసీ కామారెడ్డి టీం పై గెలుపొంది ఫైనల్ కు చేరుకుందని వర్సిటీ డైరెక్టర్ స్పోర్ట్స్ డా. జి. బాలకిషన్, తెలిపారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ డా. బి. ఆర్. నేత జూనియర్ అసిస్టెంట్ నరేష్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో పీజీ, ఇంటిగ్రేటెడ్ 5వ రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 02:**
తెలంగాణ విశ్వవిద్యాలయం మరియు అనుబంధ కళాశాలల పీ.జీ. మొదటి సెమిస్టర్ ( ఎంఏ, /.ఎం. కాం / ఎం. ఎస్. డబ్ల్యూ / ఎం ఎస్సి/ ఎంబీఏ./ ఎంసీఏ) మరియు ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ ల ( ఏ.పి.ఈ/ ఐ.పి.సిహెచ్ / ఐఎంబీఏ/)7వ, సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు 5.వ రోజున ముగిసినాయియి. ఈ రోజు జరిగిన పరీక్షకు ఉదయం 1283 మంది విద్యార్థులకు 1205 మంది విద్యార్థులు హాజరయ్యారు 78 మంది విద్యార్థులు గైరాజరు అయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్ గారు తెలిపారు. ఈ పీజీ పరీక్షలు తెలంగాణ వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, తెలంగాణ వర్సిటీ బిక్నూర్ సౌత్ క్యాంపస్,గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నిజాంబాద్, గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి,గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బాన్సువాడ, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ డిగ్రీ ఆర్మూరు. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ బోధన్ సెంటర్లలో జరుగుతున్నాయని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంట చంద్రశేఖర్ గారు తెలిపారు

## గంజాయి పట్టివేత

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02:**
ఆర్మూర్ ఎక్సైజ్ టీం డిచ్పల్లి రోడ్డు మార్గంలో గస్తీ నిర్వహించుచుండగా CMC హాస్పిటల్ దేవుపల్లి సమీపంలో గంజాయి అమ్ముతున్నారు అనే సమాచారం మేరకు నిన్న సాయంత్రం నాలుగు గంటలకు రూట్ వాచ్ చేస్తుండగా గార్గుల పవన్ కళ్యాణ్ హీరో హోండా గ్లామర్ వెహికల్ పై అనుమానాస్పదంగా కనిపించగా పట్టుకొని తనిఖీ చేయగా ఇతని వద్ద గంజాయి మూటా లభించెను వెంటనే అరెస్టు చేసి ఎక్సైజ్ స్టేషన్ కు తరలించి ఇతని వద్ద ఉన్నటువంటి 170 గ్రాముల గంజాయిని సీజ్ చేసి ఈ గంజాయి ఎక్కడినుండి తీసుకు వస్తున్నావు అని విచారించగా నిజామాబాద్ లోని గృహకల్ప కాంప్లెక్స్, అసద్ బాబా నగర్, నందిగుట్ట వద్ద నుండి కొనుక్కొని తీసుకువచ్చి ఇక్కడ ఎక్కువ రేటుకు అమ్ముతున్నానని తెలియపరచగా అక్కడికి వెళ్లి పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా కనిపించిన నీరడి విజయ రాఘవ రాజు పట్టుకొని తనిఖీ చేయగా ఇతని వద్ద 100 గ్రాముల ఎండు గంజాయి లభించెను తదుపరి వీరు ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం గంజాయి అమ్మడం తాగడం నేరం కావున వీరిపైన కేసు నమోదు చేసి కోర్టుకు తరలించడం జరిగింది. ఇట్టి రైడ్ లో ఆర్మూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్టీవెన్సన్ సబ్ ఇన్స్పెక్టర్స్ ప్రమోద్ చైతన్య, చంద్రమౌళి, కానిస్టేబుల్స్ ధర్మేందర్ ,వికాస్, సందీప్, సాయిబాబా, గొల్ల శ్రీనివాస్, నరేష్, మోహన్ మొదలవువారు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి



**నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజాజ్యోతి మార్చ్ 02:**
శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని, శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్ గా డి.శ్రీపాదరావు అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరిస్తూ ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య రెడ్డి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ఏర్గట్ల ప్రజాజ్యోతి మార్చ్ 02:**
మండల కేంద్రం లో గల ప్రాథమిక పాఠశాల లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐదవ తరగతి విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా వందన, డాక్టర్ గా వర్షిణి, పిటి గా గని చరణ్, శాశంక్ 18 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించిన విద్యార్థులకుబహుమతులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య ఉపాధ్యాయులు పి,గణేష్, ఇ.గణేష్, లక్ష్మీ ప్రసన్న, అనిత పాఠశాల మాజీ చైర్మన్ చిన్న చిన్నయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు కలెక్టర్ ను ఆహ్వానించిన నాళేశ్వర్ గ్రామస్తులు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 02:**
మార్చి 8,9వ తేదీల్లో నాళేశ్వర్ గ్రామంలో మహ శివరాత్రి సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమాల్లో మరియు ఉత్సవాల కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా,కొరుతూ జిల్లా కలెక్టర్ గారికి,నాళేశ్వర్ శ్రీ రాజ రాజేశ్వర శివరాత్రి ఉత్సవాల గోడ ప్రతులను ఆందించిన సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,మాజి సర్పంచ్ ద్యాగ సరీన్,ఉప సర్పంచ్ బాగాజి లక్ష్మణ్,రమేష్,క్రిష్ణ,శివ ఊన్నారు.

